కొత్తపేట ఉన్నత పాఠశాలను సందర్శించిన సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని కొత్తపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సబ్ కలెక్టర్ సేతు మాధవన్ బుధవారం సందర్శించారు. గణితం, ఇంగ్లీష్ సబ్జెక్టులలో విద్యార్థులను ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. సి గ్రేడ్ విద్యార్థులకు రెమిడీయల్ క్లాస్‌ల ద్వారా బోధన చేయాలని సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులతో పాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో తహశీల్దార్ కె శాంతి, ఎంపీడీఓ చెన్నకేశవరెడ్డి, ఎంఈఓ జింకా వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులు ఎస్ భాస్కర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం, బాపట్ల జిల్లాలు

ఎమ్మెల్యే జగ్గారెడ్డికి జంకె స్వాగతం

విశాలాంధ్ర-మార్కాపురం : తిరుమల నుండి శ్రీశైలంకు పాదయాత్ర చేస్తున్న తూర్పుగోదావరి జిల్లా కొత్తపేట వైసీపీ ఎమ్మెల్యే సిహెచ్ జగ్గారెడ్డి మార్గ మధ్యంలో భాగంగా బుధవారం మార్కాపురం మండలం తిప్పాయపాలెం గ్రామానికి చేరుకున్నారు. ఆయనకు జిల్లా వైసీపీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి, ఎమ్మెల్యే కెపి నాగార్జునరెడ్డి, రాష్ట్ర వైసీపీ సెక్రటరీలు డాక్టర్ యమ్ షంషీర్ అలీభేగ్, వెన్నా హనుమారెడ్డి, మున్సిపల్ చైర్మన్ చైర్మన్ చిర్లంచెర్ల బాల మురళి క్రిష్ణ, వైస్ చైర్మన్ ఎస్‌కె ఇస్మాయిల్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గోలమారి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ పోరెడ్డి అరుణా చెంచిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బొగ్గు రవి చెన్నారెడ్డి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, నాయకులు జవ్వాజి రంగారెడ్డి, బట్టగిరి తిరుపతి రెడ్డి తదితరులు స్వాగతం పలికారు.

బీసీ గర్జనకు తరలిన బీసీ నాయకులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని పలు గ్రామాల నుండి విజయవాడలో బుధవారం జరిగిన బీసీ గర్జన మహాసభకు సంతనూతలపాడు శాసనసభ్యులు టీజేఆర్ సుధాకర్ బాబు ఆదేశాల మేరకు బస్సులలో విజయవాడ బీసీ గర్జన మహాసభకు బయలుదేరిన బీసీ నాయకులు రాష్ట్ర శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ పేరాల చెన్నకేశవులు, వైసీపీ నాయకులు పి శ్రీమన్నారాయణ, గండు వెంకట్రావు, పెంట్యాల శ్రీనివాసరావు, వివిధ గ్రామాల బిసి నాయకులు కార్యకర్తలు అభిమానులు బయలుదేరారు.

బీసీ మహాసభకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-బల్లికురవ : విజయవాడలో బుధవారం జరిగిన జయహో బీసీ మహాసభకు మండలం నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బిసి నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల కో ఆప్షన్ సభ్యులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ శ్రీను వలి మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బీసీలకు అనేక ఉన్నతమైన పదవులు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం బీసీల ఓట్లు దండుకొని బీసీలకు చేసింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తోనే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రతి కుటుంబానికి గడిచిన మూడున్నర సంవత్సరంలో మేలు జరిగిందన్నారు. ఈ మహాసభకు సర్పంచులు బండారు వెంకాయమ్మ గురవయ్య, పసల ఆంజనేయ నాగేశ్వరరావు, తన్నీరు లేపాక్షి విష్ణు, మసిముక్కల లక్ష్మి తదితరులు వెళ్లారు.

హనుమంతరావు కుటుంబానికి చైతన్య పరామర్శ

విశాలాంధ్ర-బల్లికురవ : మండల పరిధిలోని కొత్తమల్లాయపాలెం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు లేమాటి హనుమంత రావు తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందాడు. బుధవారం శాపు నెట్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బాచిన కృష్ణ చైతన్య వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యుల పరామర్శించారు. ఈయన వెంట సంతమాగులూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ చింతల పేరయ్య, మల్లయ్యపాలెం సర్పంచ్ జూపల్లి రాఘవరావు, మాజీ సర్పంచి అబ్బారెడ్డి బాలకృష్ణ, అబ్బారెడ్డి వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

వెంగమ్మను పరామర్శించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని ముప్పళ్లాపాడు గ్రామపంచాయతీలో టీడీపీ పార్టీ తరపున సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన పెరుమాళ్ళ వెంగమ్మ గతకొద్ది రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నటువంటి వెంగమ్మను మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, బ్రహ్మంగౌడ్,దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, గాయం రామిరెడ్డి, కోటపాటి శేషయ్య, చీకటి వెంకట సుబ్బయ్య,గాయం కృష్ణారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, శ్యామల చిన్న వెంకటేశ్వర్లు, కూడలి దశరథ, కూడలి రోశయ్య, బాల నారాయణ యాదవ్, మాసెపోగు ఎర్రయ్య, రంగయ్య, చెన్నకేశయ్య, బాల చెన్నయ్య, షేక్ జిలాని భాష, ఉస్తేల బెంజి పాల్గొన్నారు.

8న జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : స్థానిక ప్రెస్ క్లబ్బులో ఈ నెల 8వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు డి.మోహన్‌రెడ్డి, వి.వెంకటేశ్వరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా మీడియా మిత్రులతో పాటు వారి కుటుంబ సభ్యులు ఈ వైద్యశిబిరంలో పాల్గొనవచ్చని తెలిపారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేస్తారని, సాధారణ జబ్బులకు కూడా వైద్యులు పరీక్షిస్తారన్నారు. అంతేకాక ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ వైద్యశిబిరంలో ఏవైనా జబ్బులు గుర్తిస్తే ఒంగోలు కిమ్స్ వైద్యశాలలో 50 శాతం ఫీజుతో వైద్యం చేయడం జరుగుతుందన్నారు.

ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే
నేటి కార్మిక హక్కులు

- ఘనంగా ప్రారంభమైన ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు
- ఒంగోలు నగరంలో భారీ కార్మిక ర్యాలీ
- ఆలోచింపజేసిన వక్తల ప్రసంగాలు

మాట్లాడుతున్న ఓబులేసు

ఒంగోలు నగరంలో కార్మికులు భారీ ర్యాలీ

మాట్లాడుతున్న రవీంద్రనాథ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఎఐటీయుసి) రాష్ట్ర 4వ మహాసభలు బుధవారం ఒంగోలులో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుండి వేలాది మంది మున్సిపల్ కార్మికులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తాతా లక్ష్మీ ప్రసాద్ కళ్యాణ మండలం వద్ద నుండి కార్మికులు ఒంగోలు నగరంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక సివిఎన్ రీడింగ్ రూం, ఏనుగుచెట్టు, చర్చిసెంటర్, కలెక్టరేట్ మీదుగా, మున్సిపల్ ఆఫీస్ మీదుగా తాతాలక్ష్మీప్రసాద్ కళ్యాణ మండపం వరకు సాగింది. అనంతరం నిర్వహించిన బహిరంగ సభకు అధ్యక్ష వర్గంగా ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కిర్ల కృష్ణారావు, ఉపాధ్యక్షులు ఎస్‌డి సర్ధార్, కోటిదాసులు వ్యవహరించారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎఐటీయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రస్తుతం కార్మికులు అనుభవిస్తున్న హక్కులు చట్టాలు ఆషామాషీగా రాలేదన్నారు. ఎందరో త్యాగధనుల పోరాటాలు, త్యాగాల ఫలితమే అన్నారు. నేటి ప్రభుత్వాలు కార్మికులపై ప్రేమ ఉన్నట్లు నటిస్తూ అరకొర ప్రకటనలతో పోరాటాలపై నీళ్లు జరుగుతూ దొడ్డి దాటిన మన హక్కులను లాగేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం కొత్త సమస్యలను సృష్టిస్తుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులైన అంబానీ, ఆదానీలా ఆదాయాల పెంపుకోసమే పనిచేస్తున్నాయన్నారు. అందుకు కార్మికులను కట్టు బానిసలుగా మారుస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే ఏకైక మార్గం అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ సమ్మె సమయంలో కూడా జీతాలు సాధించుకొన్న చరిత్ర ఏఐటియుసిది అన్నారు. ప్రభుత్వ విధానాలతో అనేక కొత్త సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి అన్నారు. ఐక్య పోరాటాల ద్వారానే కార్మికులు తమ హక్కులను సాధించుకోవడంతోపాటు, ఇప్పటివరకు ఉన్న చట్టాలను కాపాడుకోవచ్చు అన్నారు. ప్రతి కార్మికుడు కనీస వేతనం రూ. 26వేలు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. మహాసభలకు ముందుగా ఏఐటియుసి సీనియర్ నాయకులు అందే నాసరయ్య ఏఐటీ యూసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఒంగోలు పట్టణంలో కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తులసేంద్ర, రాష్ట్ర గౌరవ సలహాదారులు నెక్కంటి సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బ రాయుడు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రంగనాయకులు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ బి రవి, రాష్ట్ర కోశాధికారి మల్లేశ్వరరావు, సిపిఐ ప్రకాశం జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, ఎఐటీయుసి జిల్లా అధ్యక్షులు పివిఆర్ చౌదరి, కొత్తకోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

1వ తేదీన జీతాలు చెల్లించాలి
- ఏపీ ఎస్టీయూ డిమాండ్

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రతి నెల ఉపాధ్యాయులకు 1వ తేదీన జీతాలు చెల్లించాలని ఏపీ ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఏపీ ఎస్టీయూ రాష్ట్ర పిలుపు మేరకు పలు ఉపాధ్యాయ సమస్యలపై ఏపీ ఎస్టీయూ ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఏపీ ఎస్టీయూ నాయకులు మాట్లాడుతూ జెడ్‌పి పిఎఫ్, సరండర్ లీవ్ బకాయిలను, పిఆర్‌సి బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని డిఎలను వెంటనే చెల్లించాలన్నారు. సిపిఎస్‌ను వెంటనే రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలన్నారు. మెడికల్ బిల్లులోఉన్న జాప్యాన్ని వెంటనే నివారిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్టీయు జిల్లా అధక్య, ప్రధాన కార్యదర్శులు దాసరి శ్రీనివాసులు, ఆర్‌సిహెచ్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కె.ఎర్రయ్య, రాష్ట్ర కౌన్సిలర్స్ చల్లా శ్రీనివాసులు, ఎం రామాంజనేయులు, కె.ప్రసాద్, పి.హజరత్తయ్య, జి.నరశింహారెడ్డి, గనివి శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దుర్మార్గ పాలన

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం హయాంలో దుర్మార్గ పాలన సాగుతుందని ప్రజలంతా రాష్ట్రానికి ఇదేమి కర్మరా అంటున్నారని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దొడ్డిచింతల పంచాయతీ నందు గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. సానికొమ్ము తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో అంతా దాచుకోవడం, దోచుకోవడం తప్ప ఇంకేమీలేదని విమర్శించారు. అ ఈ కార్యక్రమంలో దేవిరెడ్డి రఘునాథ్ కాశిరెడ్డి,గాయం రామిరెడ్డి,కోటపాటి శేషయ్య, చీకటి వెంకట సుబ్బయ్య, కూరాకు బాలనారాయణ యాదవ్, కొదమల రవికుమార్, గురు బాబు, కోటపాటి శ్రీనివాసరెడ్డి, సానికొమ్ము నారాయణరెడ్డి, గాద జయరామిరెడ్డి, దొడ్డిచింతల గ్రామజిల్లా నాయకులు పాల్గొన్నారు.

కృత్రిమ పిండోత్పత్తిపై శిక్షణ

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పశువుల్లో కృత్రిమ పిండోత్పత్తి విధానంపై మండలంలోని చదలవాడ పశుపక్షేత్రంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్డా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ శ్రీమన్నారాయణ పాల్గొని కృత్రిమ పిండోత్పత్తి విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పశుక్షేత్ర డిడి రవికుమార్ ఏడిఏ వెంకటరెడ్డి పశు వైద్యులు విజయకుమార్‌రెడ్డి హజరత్ క్రాంతి కిరణ్ శివారెడ్డి కృపారావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాపై తుపాను ప్రభావం

- అప్రమత్తమైన అధికారులు
- మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఆదేశాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి తుఫానుగా బలపడింది. దీని ప్రభావం జిల్లాపై బుధవారం రాత్రి నుంచే కన్పిస్తుంది. సముద్రపు అలలు పెద్దఎత్తున ఎగిసిపడటం చలితో కూడిన ఈదురు గాలులు వీయడం జరుగుతుంది. రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అధికారులు వెల్లడిస్తున్నారు. దీనిపై జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని ఇప్పటకే హెచ్చరికలు జారీ చేశారు. వాయుగుండం తుఫానుగా మారడం వలన దాని ప్రభావం జిల్లాపై కన్పించే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. ప్రస్తుతానికి తమిళనాడు మీదుగా నెల్లూరు వరకు తుఫాను ప్రభావం ఎక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నప్పటికీ ప్రకాశం జిల్లా అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని వాతావరణశాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. వరి, పొగాకు, మిర్చి, ప్రత్తి, శనగ, మినుము తదితర పంటలకు భారీ వర్షాలు కురిస్తే అధిక నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండు నెలల్లో జిల్లాలో కురిసిన వర్షాలకు వివిధ రకాల పంటలకు నష్టం వాటిల్లింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న సమయంలో మరోసారి తుఫాను ప్రభావంతో జిల్లాలో ఎక్కువగా వర్షాలు కురిస్తే పంటలకు భారీ నష్టం కలుగుతుంది. తుఫాను వలన ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ముందస్తుగా జిల్లా అధికార యంత్రాంగం ఆ వైపుగా చర్యలు చేపడుతున్నారు.

జాబ్ క్యాలెండర్ ఎక్కడ జగన్?
గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి

విశాలాంధ్ర-గిద్దలూరు : ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లా గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జి ముత్తుముల అశోక్‌రెడ్డి 5వ రోజు గిద్దలూరు మండలం, గడికోట గ్రామ పంచాయతీలో పాల్గొన్నారు. గ్రామ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు వారికీ ఘన స్వాగతం పలికారు. గడికోట గ్రామంలో ఇంటింటికి తిరిగి వైసీపీ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి, వారి అభిప్రాయాలను వ్రాతపూర్వకంగా నమోదు చేసుకున్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన వైకాపా నియంత పోకడలతో రాష్ట్ర ప్రజలు విసిగెత్తిపోయారని రోజుకొక ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలపై ఆర్థిక భారాలను మోపుతూ, పేద మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ప్రతీ యేటా జనవరిలో జాబ్ క్యాలండర్ విడుదల చేసి సంవత్సరానికి లక్ష ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన జగన్ రెడ్డి నేటికీ మూడున్నర సంవత్సరాలు దాటిన ఎన్ని జాబ్ క్యాలెండర్‌లు విడుదల చేశారో, ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో, నిరుద్యోగ యువతకు సమా ధానం చెప్పాలన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, గడికోట మాజీ సర్పంచ్ ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి నరసింహులు, బొమ్మినేని వెంకటేశ్వర్లు, బూత్ కన్వీనర్ ముత్తూరి వెంకటేశ్వర్లు, పాముల మునయ్య, మన్నెం పొలయ్య, గండు లక్ష్మయ్య, సారె వెంకటసుబ్బయ్య, కసిన ఓబులేసు, వెంకటేశ్వరరెడ్డి, బూత్ కన్వీనర్ మిడిగంటి సైదులు, రాసుల గుర్రప్ప, సారె వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు షేక్ శేక్షవలి, యూనిట్ ఇంచార్జ్ కంచర్ల కిరణ్ గౌడ్, తిమ్మారెడ్డి మునిస్వామి, రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ బైలడుగు బాలయ్య యాదవ్, కొమ్మునూరు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య యాదవ్, మండల బీసీ నాయకులు గంగణపల్లి శ్రీనివాసులు, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, నియోజకవర్గ ఎస్సి సెల్ స్పోక్స్ పర్సన్ చిన్నా, పార్లమెంట్ యువత ప్రధాన కార్యదర్శి కిషోర్, కౌన్సిలర్ బుసబోయిన చంద్రశేఖర్ యాదవ్, కాపు నాయకులు క్రిష్ణ నియోజకవర్గ ఎస్సి సెల్ శ్రావణ్ కుమార్, బీసీ నాయకులు మండ్ల రంగనాయకులు, మండ్ల బుజ్జి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు విజయరాజు, మైనార్టీ నాయకులు మౌలాలి, వలి, మస్తాన్, గంగనగుంట్ల వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

పిటికాయగుళ్లలో పొలం బడి

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని పిటికాయగుళ్ళ రైతు భరోసా కేంద్రం పరిధిలో బుధవారం పొద్దు తిరుగుడు పంటపై పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్ వివిధ అంశాలపై రైతులకు శిక్షణ నిచ్చారు. ఆయన మాట్లాడుతూ పొలం బడి కార్యక్రమం పంట కాలం మొత్తం 14 వారాలపాటు జరుగుతుందని తెలిపారు. ప్రతివారం పొలం బడి కార్యక్రమంలో క్షేత్ర సందర్శన చేసి ఆ వారం పంట పరిస్థితిని బట్టి ఏమి చేయాలో పొలం బడి రైతులే నిర్ణయిస్తారని తెలిపారు. అనంతరం మానవునిపై పురుగు మందుల విషప్రభావం, బ్యాలెట్ బాక్స్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ, ఏఈవో ఎన్ ఆది గణేష్, వీఏఏ కొండారెడ్డి, పొలం బడి రైతులు పాల్గొన్నారు.

మెకానిక్ ఔదార్యం
అభినందించిన గ్రామస్తులు

విశాలాంధ్ర-ముండ్లమూరు : ఓ మెకానిక్ తనకు దొరికిన సెల్ ఫోనును నిజాయితీగా యజమానికి అందించి తన ఔదార్యాన్ని చాటుకున్నాడు. వివరాల్లోకి వెళితే ముండ్లమూరు మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన గోపన బోయిన ఆదిశేషు ముండ్లమూరు గ్రామ చివరగల చిలకలేరు వాగు వద్ద నిర్మించిన తారకరామా ఎత్తిపోతల పథకంలో వాటర్ మెన్ మెకానిక్‌గా పనిచేస్తున్నారు. ఆయన తన పనులు ముగించుకొని ముళ్ళమూరు వైపు వస్తుండగా మార్గమధ్యంలో చిలకలేరు వాగు వద్ద 20 వేలు విలువగల మొబైల్ ఫోను దొరికింది. దొరికిన కొద్దిసేపటి తరువాత ఆ ఫోన్ యజమాని ఉమామహేశ్వరపురం గ్రామానికి చెందిన చల్లా రమణమూర్తి ఫోను చేయగా నా దగ్గర ఉంది వచ్చి తీసుకు వెళ్ళండి తెలియజేశాడు. దీంతో ఫోన్ యజమానికి దొరికిన సెల్ ఫోను ఆదిశేషు అందజేశాడు. దీంతో గ్రామస్తులు ఆదిశేషును అభినందించారు.

పులి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయం

విశాలాంధ్ర-కనిగిరి : స్వర్గీయ మాజీ కేంద్ర కార్మిక శాఖ మంత్రి పులి వెంకటరెడ్డి సేవలు చిరస్మరణీయమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, స్వర్గీయ పులి వెంకటరెడ్డి మనమరాలు కనిగిరి వైస్ చైర్మన్ పులి శాంతి అన్నారు. బుధవారం పులి వెంకట రెడ్డి 22వ వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పులి వెంకటరెడ్డి పార్కులో పులి వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. పులి వెంకటరెడ్డి కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా నిస్వార్ధంగా పేద ప్రజలకు సేవలు అందించారని, పేద బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పులి వెంకట రెడ్డి సేవలు మరవలేనివిగా ప్రశంసించారు. వెలిగండ్ల సమితి ప్రెసిడెంట్‌గా రెండు సార్లు శాసనసభ్యునిగా, మూడుసార్లు పార్లమెంట్ సభ్యునిగా, కేంద్ర కార్మిక శాఖ మాత్యులుగా దేశానికి, ముఖ్యంగా వెనుకబడిన ప్రకాశం జిల్లాకు పులి వెంకటరెడ్డి చేసిన సేవలు ప్రశంసనీయమన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పులి లక్ష్మి, ఎస్వీ గోవర్ధన్‌రెడ్డి, కౌన్సిలర్ దేవకీ రాజీవ్ పులి నాగేంద్ర, ముత్యాల శ్రీను, దొనపాటి మహేష్, చిలకల శ్రీను, అల్లూరి సత్య నారాయణ, చెక్క బాలకృష్ణ, నాయబ్ రసూల్, రుద్ర, సందాని మరియు భారత్ గ్యాస్ సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించినారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీదే అధికారం

కార్యక్రమంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ అధికారం తథ్యమని చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి అవుతారని మండల టీడీపీ అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) అన్నారు. బుధవారం మండలంలోని రేగుల చిలక, అంబవరం, కొత్తపల్లి పంచాయితీల్లో రాష్ట్రానికి ఇదేమీ ఖర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఏ గ్రామానికి వెళ్లినా ప్రజలు టీడీపీ నాయకులకు బ్రహ్మ రథం పడుతున్నారని వారి స్పందన చూస్తే వచ్చే ఎన్నికల్లో నూటికి నూరు శాతం టీడీపీ అధికారంలోకి వస్తుందని వారన్నారు. అదే విధంగా రాష్ట్రంలో 52 శాతం ఉన్న బీసీలను వైసీపీ ప్రభుత్వం అణచివేస్తుందని ఆయన విమర్శి ంచారు. టీడీపీ హయాంలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో రిజర్వే షన్లలో అగ్రతాంబూలం ఇచ్చిందని అన్నారు. ఈ కార్య క్రమంలో టీడీపీ నాయకులు షేక్ అబ్దుల్లా, ఎస్‌సి మాలకొండయ్య, తిరుపతయ్య, దాసరి మల్లికార్జున్, టీడీపీ కనిగిరి మహిళా నాయకురాలు జె లక్ష్మీదేవి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు బత్తుల వెంకటాద్రి, టీడీపీ గ్రామ పార్టీ నాయకులు పసుపులేటి గురుకృష్ణ, వెంకటకొండయ్య, శేఖర్, షేక్ మహబుబ్‌బాషా, చింతలపాలెం మాజీ సర్పంచి పి నాగయ్య, మండల తెలుగుయువత అధ్యక్షులు బత్తుల రమణయ్య, అంబవరం సర్పంచి రాజు, మాజీ సర్పంచి జి వెంకట రామరాజు, సీఎస్‌పురం సర్పంచి శ్రీరాం పద్మావతి, సీఎస్‌పురం వార్డు మెంబర్ షాను పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో అన్నదానం

విశాలాంధ్ర-అద్దంకి : మండలంలోని తిమ్మాయపాలెంకు చెందిన వడ్డమూడి సుబ్బారావు ద్వితీయ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక బధిరుల ఆశ్రమ పాఠశాల దివ్యాంగ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, అన్నదానం వితరణ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శి చిన్ని మురళీకృష్ణ,కిసాన్ మోర్చా నాయకులు సురేష్,దాత సుబ్బారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అవదూత కాశినాయన ఆరాధన

విశాలాంధ్ర-దొనకొండ: స్థానిక నాలుగు రోడ్ల కూడలి వద్ద గల ఆనంద ఆశ్రమంలో అవదూత కాశినాయన 27వ ఆరాధనను ధర్మకర్త భైరవానంద స్వామి బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి గణపతి పూజ, పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శత నామావళి, ప్రతేక పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కాశినాయనను ఆరాధించారు. ఇండ్లచెరువు గ్రామానికి చెందిన సాదం రామయ్య కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వచ్చిన భక్తులకు భైరవానంద స్వామి తీర్థ ప్రసాదాలు అందించి, అన్నదానం చేశారు.

బీసీ గర్జనకు బయలుదేరిన నాయకులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విజయవాడలో జరుగుతున్న జయహో బీసీ గర్జన కార్యక్రమానికి బుధవారం దోర్నాల మండలం నుంచి బీసీ నాయకులు బస్సులలో బయలుదేరి వెళ్లారు. వైస్సార్సీపీ మండల కన్వీనర్ ఘంటా రమణారెడ్డి జెండా ఊపి బీసీ గర్జనకు వెళ్తున్న ప్రత్యేక బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ దూదేకుల ఖాసీం పీరా, గుమ్మా యల్లేష్, ఒంటేరు నాగేశ్వరరావు, జోగి వెంకటనారాయణ, మొద్దు తిరుపతయ్య, పిక్కిలి కాశీరావు, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : గ్రామాల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామాల అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎంపీడీవో కే కుసుమకుమారి అన్నారు. మండల కేంద్రంలో గల పరిస్థితి ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రజా ప్రతినిధులు అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ2022-2023-2024 సంవత్సరానికి అన్ని గ్రామాలలోని అభివృద్ధి జరిగేందుకు అవసరాలను గుర్తించి పంచాయతీ నిధులతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పథకాలను సమన్వయం చేసుకొని అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తాళ్లూరు సిడిపిఓ సిహెచ్ భారతి. మారెళ్ళ వైద్యాధికారి బి మధుశంకర్, ఎంఈఓ చంద్రమోహన్, సీనియర్ అసిస్టెంట్ సింగంశెట్టి సత్యనారాయణ, సిహెచ్ఓ నారాయణరావు, పసుపు గళ్ళు సర్పంచ్ వరగాని బాల సుందరరావు, కెల్లంపల్లి సర్పంచి జమ్మల గురవయ్య పాల్గొన్నారు.

రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్‌గా రవికాంత్

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు మండల రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్‌గా టి రవికాంత్ ను నియమిస్తూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుండి బుధవారం ఆదేశాలు జారీ అయ్యాయి. డిప్యూటీ తహసీల్దారుగా నియమితులైన టి.రవి కాంతను రెవిన్యూ అధికారులు సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. అభినందనలు తెలిపిన వారిలో తహసిల్దార్ స్వర్ణ ఉషారాణి, వీఆర్వో అయ్యప్ప, పెద్దన్న, సుశీల, రమణ, పున్నారావు, ఎలక్షన్ ఆఫీసర్ జి దేవకాంత్, వీఆర్ఏ కే నాగార్జునరెడ్డి తదితరులు ఉన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలి

అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

విశాలాంధ్ర-అద్దంకి : బాపట్ల జిల్లా పరిధిలో ఈనెల 9,10తేదీలలో జరగనున్న చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ బుధవారం టీడీపీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు, అరాచక కక్షసాధింపు పాలనను ఎండ కట్టేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటి వరకు అధినేత పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు. మూడవ దశ కార్యక్రమంలో భాగంగా 9,10తేదీలలో పొన్నూరు, బాపట్ల, చీరాలలో చంద్రబాబు పర్యటిస్తారని తెలిపారు. 10న చీరాలలో జరిగే రోడ్ షో, బహిరంగ సభకు నియోజకవర్గం నలుమూలల నుండి తెదేపా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి టీడీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

రోడ్డు స్పీడ్ బ్రేకర్లు ఢీకొని ద్విచక్రవాహన చోదకుడు మృతి

విశాలాంధ్ర-అద్దంకి : రోడ్డు స్పీడ్ బ్రేకర్లు ఢీకొని ద్విచక్రవాహన చోదకుడు మృతి చెందిన సంఘటన మేదరమెట్ల గుంటూరు జాతీయ రహదారి వెంకటాపురం వద్ద బుధవారం వేకువ జామున జరిగింది. అందిన వివరాల మేరకు మార్టూరుకు చెందిన చక్రాల నరశింహమూర్తి (45) బుధవారం ఉదయం 5గంటల సమయంలో ఒంగోలు నుండి మార్టూరుకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా జాతీయ రహదారి వెంకటాపురం వద్ద వేగనియంత్రణ కోసం రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన డ్రమ్మును ఢీకొని తలకు గాయమై అక్కడక్కడే మృత్యువాతకు గురయ్యాడు. మృతుడు నరశింహమూర్తి మార్టూరులో గ్రానైట్ పాలిషింగ్ ఫ్యాక్టరిని నడుపుతున్నట్లు స్థానికులు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం 108 సిబ్బంది అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

దొంగలతో బెంబేలు

- గ్రామాల్లో పెరుగుతున్న చోరీలు
- తాళం వేసిన ఇళ్లు, ఒంటరి మహిళలే లక్ష్యం
- రాజకీయ సమన్వయంలో పోలీసులు బిజీ



విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మొన్న ఒమ్మెవరం, అమ్మనబ్రోలు, నిన్న ఉప్పుగుండూరు ఇలా నాగులుప్పలపాడు మండలంలో దొంగలు పెట్రేగి పోతున్నారు. ఖాళీగా ఉన్న ఇళ్లు, ఒంటరిగా ఉన్న వృద్ధులనే లక్ష్యంగా చేసుకొని వీరు చోరీలకు పాల్పడుతున్నారు. గత నెలరోజుల కాలంలో మండలంలో ఐదు దొంగతనాలు జరిగాయి. దీనిపై సీరియస్‌గా దృష్టిసారించాల్సిన పోలీసులు రాజకీయ సమన్వయంలో బిజీగా మారిపోయారు.

ఇవి ఉదాహరణలు : నెల రోజుల క్రితం ఒమ్మెవరం గ్రామంలో ఓ వృద్ధమహిళ మేడా కాంతమ్మ ఇంట్లో ఉన్న సమయంలో ఆమెపై దాడి చేసి బంగారు గొలుసును చోరీ చేశారు. ఇక అదే గ్రామంలో ఆ తర్వాత రెండు రోజులకు గేదెలను మేపుతున్న మరో మహిళను గాయపరిచి కాలిమెట్లు, గొలుసు లాక్కున్నారు. ఇక ఉప్పు గుండూరు గ్రామంలోని దక్షిణంబజారులో ఓ మహిళ ఇంటి ఆవరణలోని కుట్టుమిషన్‌ను దొంగించారు. అనంతరం ఉప్పుగుండూరు గ్రామంలోనే గుంజే సాంబమూర్తి నివాసంలో సుమారు 7 సవర్ల,10 తులాల వెండి బంగారు, రూ.20 వేల నగదు అపహరణకు గురైంది. బ్యాంకు బజారులోని ఓ ఇంటి తాళాలు పగల గొట్టారు. అయితే చోరీ జరగలేదు. అమ్మనబ్రోలులోని ఓ దుస్తుల దుకాణంలో చోరీ జరిగింది. ఈ ఘటనలో సుమారు 5 సవర్ల బంగారం, రూ.1.50. లక్ష యాభై వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితులు పేర్కొన్నారు. వీటిపై పోలీసులకు ఫిర్యాదులు అందినా... ఆ శాఖ నుంచి పెద్దగా స్పందన లేదు. ఫిర్యాదులు స్వీకరించి పక్కన పెట్టేశారు.

రాజకీయ సమన్వయంలో పోలీసులు బీజీ : పోలీసులు మొదటి కర్తవ్యం నేరనియంత్రణ కాగా, నాగులుప్పలపాడులో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంటుంది. వైసీపీలో వర్గపోరు నేపథ్యంలో ఆదిష్టానానికి పోలీసులు 'ఎస్.. బాస్' అనాల్సిన పరిస్థితి నెలకొంది. ఒమ్మెవరం గ్రామంలో జరిగిన గడప గడప కార్యక్రమం వివాదస్పదం కావడంతో అప్పటి ఎస్సై వై.వి రమణయ్య బదిలీ అయ్యారు. ప్రస్తుతం నూతన ఎస్సైగా ప్రభాకర్ రెడ్డి వచ్చారు. దీంతో కొత్త సారొచ్చా... కేసులు మొదలెట్టా...! అన్న చందంగా పరిస్థితి మారింది. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు ఇక్కడి వరస దొంగ తనాలపై ప్రత్యేక దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

'కిమ్స్'లో ఉచిత వైద్య శిబిరానికి స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని నాగులుప్పలపాడు గ్రామ సాయిబాబా మందిరంలో కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం బుధవారము నిర్వహించారు. ఈ శిబిరం నందు ఉచితంగా మందుల పంపిణీ, కంటికి సంబంధించిన పరీక్షలు, ఈసీజీ బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు. గుండె కిడ్నీ విష జ్వరాలు లాంటి వ్యాధులకు వైద్యులు పేషంట్లకు డాక్టర్లు తగు జాగ్రత్తలు తెలిపారు. రోగ నిర్ధారణ జరిగిన పేషంట్లకు ఒంగోలు కిమ్స్ హాస్పిటల్ నందు ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ కార్డుల ద్వారా ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తామని కిమ్స్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 250 మందికీ వైద్యపరీక్షలు నిర్వహించారు అని డాక్టర్లు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్ రామాంజనేయులు, ఆప్తమాలజిస్ట్ సునీల్, తదితరులు ఉన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దు

- డీపీఓ నారాయణరెడ్డి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించారాదని డిపిఓ నారాయణరెడ్డి హెచ్చరించారు. మండలంలోని మట్టిగుంట గ్రామంలో బుధవారం పర్యటించారు. జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష సర్వే లో భాగంగా ఓఆర్ఐ మ్యాప్ అందించి, సర్వే విధానం గురించి పంచాయతీ కార్యదర్శి, విలేజ్ సర్వేయర్ లకు అవగాహన కల్పించారు. ప్రతి ఆస్తి సర్వే ని ఖచ్చితత్వం తో నిర్వహించాలని, అభ్యంతరాలను స్వీకరించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ పరిశీలించారు, అవసరమైతే మండలంలోని ఇతర పంచాయతీల నుండి పారిశుధ్య కార్మికులను మోహరించాలని ఆదేశించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించారాదని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాలేరు అనీల కుమారి, పంచాయతీ కార్యదర్శి ఆర్.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాగారెడ్డి గిరిధర్‌రెడ్డి మృతికి సంతాపం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డి బావమరిది నాగారెడ్డి లక్ష్మీ నారాయణరెడ్డి చిన్న కుమారుడు నాగారెడ్డి గిరిధర్‌రెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ సందర్భంగా ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాస్‌రెడ్డితో పాటు తాళ్లూరు మండల వైసీపీ నేతలు పాల్గొని బుధవారం ఆయన మృతదేహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షులు మారం ఇంద్రసేనారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైసీపీ సంయుక్త కార్యదర్శి ఐవి సుబ్బారెడ్డి, మండల వైసీపీ నాయకులు మేడగం సుబ్బారెడ్డి, కైపు అశోక్‌రెడ్డి, తాళ్లూరు మండల మాగుంట అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ సదస్సుకు తరలిన నాయకులు

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విజయవాడలో బుధవారం జరిగే జయహో బీసీ సదస్సుకు తాళ్లూరు మండలం నుండి బీసీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తరలి వెళ్లారు. దర్శి శాసనసభ్యులు డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సారథ్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనంలో బీసీ నాయకులు తరలుతుండగా ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జడ్పిటిసి మారం వెంకటరెడ్డి, దర్శి మాజీ ఏఎంసీ చైర్మన్ యిడమ కంటి వేణుగోపాల్‌రెడ్డి జెండా ఊపి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు మేకల చార్లెస్ సర్జన్, కాలేశావలి, బ్రహ్మారెడ్డి, బీసీ సంఘం నాయకులు, బీసీ నేతలు పాల్గొన్నారు.

'హెచ్‌జీసీ ఎంఎన్ఆర్ క్యాన్సర్ క్యూరీ'లో అరుదైన క్యాన్సర్‌కు శస్త్ర చికిత్స

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక హెచ్‌జిసి ఎంఎన్ఆర్ క్యాన్సర్ క్యూరీ హాస్పిటల్‌లో విజయంతంగా అరుదైన క్యాన్సర్ శస్త్ర చికిత్స నిర్వహించినట్లు హాస్పిటల్ వైద్యులు పేర్కొన్నారు. హాస్పిటల్ ఆవరణంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హాస్పిటల్ సర్జికల్ అంకాలజిస్టు డాక్టర్ వై రామయకృష్ణారెడ్డి మాట్లాడుతూ బాపట్ల జిల్లా వేటపాలెంకు చెందిన చౌడేశ్వరి స్వరం మారటం, శ్వాస సరిగా తీసుకోకపోవటం వంటి లక్షణాలతో హాస్పిటల్‌కు వచ్చారన్నారు. అనేక పరీక్షల అనంతరం చౌడేశ్వరి స్వరపేటిక క్యాన్సర్‌తో బాధ పడుతున్నట్లు గుర్తించామన్నారు. చికిత్సలో భాగంగా ముందుగా స్వరపేటికకు 5వారాలపాటు రేడియేషన్ థెరపీ నిర్వహించామన్నారు. తిరిగి ఎనిమిది నెలల వ్యవధిలో స్వరపేటికకు తిరిగి క్యాన్సర్ రావటంతో తదుపరి చికిత్సలో భాగంగా స్వరపేటికను తొలగించామన్నారు. ఈ విధమైన శస్త్ర చికిత్స ప్రకాశం జిల్లాలో మొట్టమొదటిదన్నారు.కృత్రిమంగా అమర్చిన పరికరం ద్వారా రోగా స్పష్టంగా మాట్లాడగలుగుతున్నారన్నారు. ఈ శస్త్ర చికిత్సను వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచితంగా చేయటం జరిగిందన్నారు. హాస్పిటల్ సిఓఓ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో అన్ని రకాల క్యాన్సర్ చికిత్సలు అందిస్తున్న ఏకైక హాస్పిటల్ తమదేనన్నారు. ఈ సమావేశంలో హాస్పిటల్ ఛీఫ్ రేడియేషన్ అంకాలజిస్టు డాక్టర్ రఘునందన్ పాల్గొన్నారు.

బలహీన వర్గాల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్రంలో బలహీన వర్గాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని తెలుగుదేశం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బుధవారం ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా టిడిపి అధ్యక్షులు నూకసాని బాలాజీతో కలిసి కనిగిరి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు కసునూరు మౌలాలి కలెక్టర్‌కి బలహీనవర్గాల సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చిక బడుగు బలహీనవర్గాలకు అన్యాయం జరుగుతుందని కేవలం ధనికుల మాత్రమే ప్రభుత్వం దోచిపెడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి మండల అధ్యక్షులు తిరుపాలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-మద్దిపాడు : అక్రమ వ్యాపార దందాలు రోజురోజుకు మండలంలో పరిధిలో పెరిగిపోతున్నాయి. దీనిపై అధికారులు సరైనటువంటి పర్యవేక్షణ లేకపోవడం అని మండల ప్రజల్లో నానుడు. మంగళవారం రాత్రి విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు తమశాఖకు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించడం జరిగింది. మండలలోని గుండ్లాపల్లి పారిశ్రామిక వాడలోని విజయలక్ష్మి బాయిల్ రైస్ మిల్‌పై దాడులు నిర్వహించి ఉదయం నుంచి అర్థరాత్రి వరకు తనిఖీలు చేయడం జరిగింది. ఈ దాడుల్లో సుమారుగా 63.5 టన్నుల ప్రజా పంపిణీ బియ్యం నిలువ చేసినట్లు అధికారులు గుర్తించారు. సుమారుగా 1668 బస్తాలను పట్టుకొని సీజ్ చేశారు. రేషన్ బియ్యాన్ని పాలిసింగ్ చేసి తదుపరి బస్తాలలో నింపి రైస్ మిల్లు ప్రతినిధులు లోడు చేస్తున్నట్లు విజిలెన్స్ వారు రాబడిన సమాచారం మేరకు తనిఖీలు చేపట్టారు. పట్టుకున్న రేషన్ బియ్యాన్ని ఒంగోల్ ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌కు తరలించారు. విజిలెన్స్ అండ్ ఎంపవర్మెంట్ ఏఎస్పీ శ్రీ భవాని హర్ష, డిఎస్పి అశోక్ వర్ధన్, విజిలెన్స్ సిఐ డివివి సుబ్బారావు, ఎస్ఐ వెంగ్రెడ్డి, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ డీఎస్ఎస్ రామకృష్ణ, ఎఫ్ఐ ఎస్ రామకృష్ణ ఈ తనిఖీల నందు పాల్గొన్నారు. రైస్ మిల్ ప్రతినిధులపై విజిలెన్స్ అధికారులు సూచనల మేరకు స్థానిక ఎస్సై టి శ్రీరామ్ కేసు నమోదు చేసి వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

2024 నాటికి ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి

ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్‌రెడ్డి

విశాలాంధ్ర-మద్దిపాడు : కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు సచివాలయము నందు ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి ఏర్పాటు చేయాలని నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ హాల్ నందు జిపిడిపిపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిధిలోని లింగంగుంట, పెద్దకొత్తపల్లి, సీతారాంపురం, అన్నంగి, దొడ్డవరం, గుండ్లాపల్లి, మల్లవరం తదితర గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డబ్ల్యూ సిఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ జల్జీవన్ మెషిన్ కింద కేంద్ర ప్రభుత్వం 2024 నాటికి ప్రతి ఇంటికి త్రాగునీటి కుళాయి. ప్రతి గ్రామ సచివాలయం పరిధిలోని ప్రభుత్వ పాఠశాల, అంగనవాడి కేంద్రాల, నేటి సరఫరా ప్లాంట్ల వద్ద ఎఫ్.టి.కే కిట్లు ఏర్పాటు చేసి నీటి పరీక్షలు నిర్వహించే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆయన తెలిపారు. హాజరైనటువంటి పంచాయతీ సెక్రెటరీ గ్రామాల్లోని చేపట్టే అభివృద్ధి పనులు తదితర అంశాలను వివరించడం జరిగింది. సమావేశానికి ఉదయం శిక్షణా తరగతులు నందు 45 మంది పాల్గొనగా మధ్యాహ్నం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు 15 మంది హాజరయ్యారు. గ్రామస్థాయిలో బాధ్యత కలిగినటువంటి ప్రజా ప్రతినిధులు అధికారులు శిక్షణా తరగతులకు సక్రమంగా హాజరు కాకపోవటం వలన గ్రామీణ ప్రజలకు ఏమి అవగాహన కల్పిస్తారని మధ్యాహ్నం శిక్షణ తరగతులు నందు శిక్షణ ఇచ్చు అధికారులు సమావేశంలో బహిరంగంగా అడగడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

కొత్తపేట ఎమ్మెల్యే జగ్గారెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే అన్నా

విశాలాంధ్ర-కంభం : కోనసీమ అంబేద్కర్ జిల్లా కొత్తపేట ఎమ్మెల్యే జగ్గారెడ్డి తిరుపతి నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర చేయుచున్న సందర్భంగా గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు, వైసీపీ శ్రేణులు ఆయనకు బుధవారం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ చెన్నారెడ్డి, మాజీ జెడ్పీటీసీ సయ్యద్ జాకీర్ హుస్సేన్, గూడెం సర్పంచ్ షేక్ మహబూబ్ పీరా, మాజీ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్ హుస్సేన్ బాషా, ఎంపీటీసీ ఎస్ఎండి రఫీ కటికెల భాస్కర్, డిష్ మున్న, మహబూబ్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య మనుగడకు ఓటు కీలకం

విశాలాంధ్ర-చీరాల : ప్రజాస్వామ్య మనుగడకు ఓటు అనేది ఎంతో కీలకమైనదని అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని వేటపాలెం తహసిల్దార్ సంధ్యశ్రీ అన్నారు. బుధవారం చీరాల ఇంజనీరింగ్ కళాశాలలో ఓటు హక్కు నమోదుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో తహసిల్దార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఓటు హక్కు వినియోగంతోనే ప్రజాస్వామ్యం మనుగడ ఉంటుందన్నారు. 2023 జనవరి నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని,దేశ భవిష్యత్తు యువతరం పైనే ఆధారపడి ఉంది అన్నారు. అనంతరం ఓటును ఏ విధంగా నమోదు చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్, ఈసి హెచ్ఓడి బషీరా,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామి జయంతి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానంలో బుధవారం శ్రీ దత్తాత్రేయ స్వామి జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయము స్వామి వారికి పంచామృత అభిషేకములు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు దుంప కృష్ణారెడ్డి దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి మణికంఠ స్వామి భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, ముచ్చర్ల ధర్మారావు, ఏసి చెలు, వి సి రామశాస్త్రి, కొప్పు కోటయ్య, సంజీవయ్య స్వామి, నారాయణరెడ్డి స్వామి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే జగ్గారెడ్డి పాదయాత్రకు సంఘీభావం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మరల సీఎం కావాలని కోరుతూ కొత్తపేట ఎమ్మెల్యే పీర్ల జగ్గారెడ్డి తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి శ్రీశైలం దేవస్థానం వరకు చేపట్టిన పాదయాత్ర మార్కాపురం నియోజకవర్గంలోని చింతకుంట్ల గ్రామం వద్ద జగ్గారెడ్డి పాదయాత్రకు ఎమ్మెల్యే మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జునరెడ్డి కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డిలు జగ్గారెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్చాలు ఉంచి సంఘీభావం తెలిపారు. వీరితోపాటు వైసీపీ నాయకులు కామసాని వెంకటేశ్వర్‌రెడ్డి సురవర పెద్ద వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు చిరుగురి కోటేశ్వరరావు, మందలపు శ్రీను, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంచికల కోటేశ్వరరావు, శ్రీరామ్ శ్యామ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ స్పెషల్ ఆఫీసర్‌గా డాక్టర్ అశోక్

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఆరోగ్యశ్రీ విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక అధికారిగా డాక్టర్ యాదల అశోక్ నియమితులయ్యారు. గతంలో వైఎస్ఆర్సిపి వైద్య విభాగంలో రాష్ట్ర స్థాయిలో క్రియాశీలకంగా పని చేశారు. ఆయన భార్య ప్రస్తుతం నాగులప్పలపాడు జడ్పిటిసిగా కొనసాగుతున్నారు. ఈ క్రమంలోనే ఆయనను ఆరోగ్యశ్రీ ప్రత్యేక అధికారిగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కావున ఆయనను పలువురు వైసీపీ నాయకులు స్థానిక నేతలు అభినందనలు తెలిపారు.

అక్రమ లే అవుట్‌పై దృష్టి సారించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-పామూరు : మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండా కన్వర్షన్ ఫీజు చెల్లించకుండా వేసిన లేఔట్లపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించారు. అక్రమ లేవట్లకు కన్వర్షన్ ఫీజులు చెల్లించాలని కొన్ని నెలల క్రితం నోటీసులు జారీ చేసినప్పటికీ తీర వ్యాపారులలో చలనం కలగలేదు చలనం లేదు. అధికారులు మారినప్పుడల్లా లేఅవుట్లో హద్దురాళ్ళు తొలగించి హడావుడి చేయడం పరిపాటయింది. బుధవారం 449 సర్వే నెంబర్ హద్దు రాళ్లు తొలగించి డాక్టర్లలో రెవెన్యూ కార్యాలయానికి తరలించారు. తాసిల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ అనుమతులు లేని వెంచర్లు అన్నిటిపై చర్యలు తప్పవన్నారు.

రామ్ భూపాల్‌రెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని యడవల్లి సబ్ పోస్ట్ ఆఫీస్ ఇన్స్పెక్షన్ కొరకు వచ్చిన మార్కాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ వి సత్యనారాయణ, గిద్దలూరు పోస్టల్ ఇన్స్పెక్టర్ కె.రాఘవేంద్రరావు, విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయుడు మార్కాపురం రామ్ భూపాల్‌రెడ్డిని ఘనంగా సత్కరించారు. చిన్న గ్రామంలో ఒక సబ్ పోస్ట్ ఆఫీస్‌లో 112 సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు తన సొంత నిధులతో ఖాతాలు ప్రారంభించి, తన రిటైర్మెంట్ బెనిఫిట్స్ మొత్తము అదే పోస్ట్ ఆఫీస్‌లో డిపాజిట్ చేసి అందుకు వచ్చే వడ్డీని ఆ ఖాతాలలో జమ చేయటం అనేది చారిత్రాత్మకమైన విషయం. నా 39 సంవత్సరాల సర్వీసులో ఇటువంటి కార్యక్రమం చూచి ఉండలేదని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. రామ్ భూపాల్‌రెడ్డి చేసినటువంటి కార్యక్రమం గౌరవ భారత ప్రధాని గుర్తించి వారిని ప్రశంసించడం అరుదైన విషయం. పోస్టల్ ఇన్స్పెక్టర్ కె.రాఘవేంద్రరావు మాట్లాడుతూ పోస్టల్ డిపార్ట్మెంట్ వారు మర్చిపోలేని విధంగా ఒక సబ్ పోస్ట్ ఆఫీస్‌లో ఎక్కువ సంఖ్యలో సుకన్య సమృద్ధి యోజన ఖాతాలు ప్రారంభించి డివిజన్ కే పేరు తెచ్చిన రామ్ భూపాల్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ ఎప్పటికీ మర్చిపోలేరు. ఈ కార్యక్రమంలో యడవల్లి పోస్ట్ మాస్టర్ సి.శివకబీరు, సబ్ ఆఫీస్ పరిధిలోని అన్ని బ్రాంచి ఆఫీస్ పోస్ట్ మాస్టర్లు, ఇతర సిబ్బందిసి. శివకబీర్, పోస్ట్ మాస్టర్ యడవల్లి సబ్ ఆఫీస్ తదితరులు పాల్గొన్నారు.

జీపీడీపీ శిక్షణ

విశాలాంధ్ర-కంభం : కంభం మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం జీపీడీపీ శిక్షణ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ సుస్థిర అభివృద్ధి సాధించేలా గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారు చేయాలనీ అందుకు అన్ని శాఖల ప్రభుత్వ సిబ్బంది యొక్క భాగస్వామ్యం అవసరమని ఎంపీడీవో నరసయ్య అన్నారు. సబ్ కా యోజన - సబ్ కా వికాస్ నినాదంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి తయారుచేయటానికి ముందస్తుగా గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు వివిధ శాఖల సిబ్బందికి మూడు రోజులుగా జీపీడీపీ శిక్షణ తరగతులు మండల ప్రజా పరిషత్ నందు నిర్వహించబడుతున్నామని, అన్ని ప్రభుత్వ శాఖల నుంచి 54 మంది పాల్గొన్నారని ఈ.ఓ పి.ఆర్.డి. విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఓటిలుగా పంచాయతీ కార్యదర్శి చుంచు సుధాకర్, ఏపిఎం జయరాజ్, ఏపిఓ ఏడు కొండలు, డిపి కృష్ణశేఖర్‌లు వ్యవహరించారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సిద్ధమైన బాలికల జట్టు

విశాలాంధ్ర-కనిగిరి : రాష్ట్ర స్థాయిలో ఈ నెల 9 నుంచి 11 వరకు కర్నూలు జిల్లాలోని ఆత్మకూరులో జరిగే 41వ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా బాలికల జట్టు పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమైంది. బాలికల జట్టుకు గత 18 రోజులుగా ప్రకాశం జిల్లా ఖోఖో సంఘం కార్యదర్శి భవనం కాశీ విశ్వనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం బుధవారం ముగిసింది. ఎమ్మెస్సార్ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో ప్రకాశం జిల్లా బాలికల జట్టు మేటి ఆటతీరు కనపరిచి ప్రథమ స్థానంలో విజయం సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు దర్శి మండల వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షుడు మేకల కృష్ణారెడ్డి రూ. 20వేలతో అందించిన క్రీడా దుస్తులను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, జెడ్పిటిసి మడతల కస్తూరిరెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, గోవర్ధన్‌రెడ్డి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైఎస్ఆర్సిపి నాయకులు రంగనాయకులరెడ్డి, జిసి అండ్ ఐపిఎల్ కళాశాల కరస్పాండెంట్ సుబ్బారావు, బాలికల ఉన్నంత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలాద్రి, కోచ్ మేనేజర్ వై శ్రీనివాస్‌రెడ్డి ,పి సావిత్రమ్మ పంపిణీ చేశారు.

విద్యార్థులో సైన్స్‌పై జిజ్ఞాసను పెంపొందించాలి

- గీతా సర్వీస్ ట్రస్ట్

విశాలాంధ్ర-జెపంగులూరు : యువతను సైన్స్ వైపు ఆకర్షించడంతోపాటు పాఠశాల స్థాయి నుండి వారిలో స్ఫూర్తిని పెంపొందించాలని గీతా సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వలివేటి మురళి అన్నారు. పంగులూరు మండలంలోని బూదవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత అధ్యక్షతన గీతా ట్రస్ట్ చైర్మన్ సైన్స్ క్లబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ ప్రతి స్కూల్‌కి 60 మంది విద్యార్థులను ప్రతిభ ఆధారంగా తీసుకొని వారికి సైన్స్, టెక్నాలజీ మీద అవగాహన పెంపొందించి వారి చేత కొత్త ఆవిష్కరణలు చేయించడానికి ఈ సైన్స్ క్లబ్ సహాయ సహకారాన్ని అందిస్తుందని తెలిపారు. గీత యంగ్ సైన్స్ టాలెంట్ క్లబ్ ద్వారా వైజ్ఞానిక కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. జీస్ట్ క్లబ్ ద్వారా ప్రశంసా పత్రాలు, పుస్తకాలు, సైన్స్ అక్టివిటీ కిట్లు అందిసామన్నారు. జీస్టక్లబ్‌కు సైన్సు ఉపాధ్యాయుడు సమన్వయకర్తగా ఉంటారు. ఈ క్లబ్ ద్వారా విద్యార్థులకు జీవ వైవిధ్య సంరక్షణ, మొక్కల పెంపకం, సైన్స్ దినోత్సవాలు, ఖగోళ శాస్త్ర ప్రయోగాలు, మూఢనమ్మకాల నిర్మూలన, సురక్షితంగా గ్రహణాలు చూడటం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ పావని భాను చంద్రమూర్తి, ట్రస్ట్ సిబ్బంది పద్మ, సుధ, స్కూల్ ఉపాధ్యాయులు కె.సోమశేఖర్ సిహెచ్ లక్ష్మీనారాయణ, కె యోహాన్, ఎన్ సుధారాణి ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి పామూరు బస్టాండ్‌లో మూడు రోజుల క్రితం వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డ ఆవు దూడకు బుధవారం కృష్ణారెడ్డి స్వీట్స్ అధినేత కృష్ణారెడ్డి వైద్య సేవలు చేసి మానవత్వం చాటుకున్నారు. ఆవు దూడ రెండు కాళ్ళకు రక్తస్రావం కావడంతో కృష్ణారెడ్డి మందులు తెచ్చి ఆవు దూడ కాళ్లకు కట్టు కట్టారు. రోడ్లపై విచ్చలవిడిగా ఆవులు, దూడలు తిరుగుతుండటంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ అధికారులు స్పందించి రోడ్లపై ఆవులు తిరగకుండా వాటిని గోసాలకు తరలించాలన్నారు.

వీర నారీమణులకు వందనాలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: దేశ రక్షణ కోసం పాటు పడిన సైనికులు, మాజీ సైనికులకు, వారి కుటుంబ సభ్యులను పోగొట్టుకున్న వీర నారీమణులకు వందనాలు తెలుపుతున్నానని జిల్లా సైనిక బోర్డు చైర్మన్, కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక జిల్లా సైనిక సంక్షేమ కార్యాలయం ఆవరణలో బుధవారం సాయుధ దళాల పతాక దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. తొలుత కలెక్టర్, సంయుక్త కలెక్టర్ వార్ మెమోరియల్ స్థూపం వద్ద పూల గుచ్చాలు వుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పిస్తున్న వారి త్యాగాలను స్మరిస్తూ సాయుధ దళాల పతాక దినోత్సవం జరుపుకోవడం మరువలేని అనుభూతి అని అన్నారు. సీఎం ఆదేశాల మేరకు 23 మందికి ఇంటి పట్టాలను అందివ్వడం జరిగిందన్నారు. సంయుక్త కలెక్టర్ రాజ కుమారి మాట్లాడుతూ కుటుంబాన్ని వదిలి దేశ రక్షణ కోసం విధులు నిర్వర్తించిన సైనికులను ఎంత ప్రశంసించినా తక్కువ అవుతుందన్నారు.

సుస్థిరాభివృద్ధే గ్రామపంచాయతీ లక్ష్యం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు తయారీ మీద నిర్వహిస్తున్న శిక్షణా తరగతుల కార్యక్రమంలో డిపిఓ నారాయణరెడ్డి బుధవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపిఓ నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామ స్థాయిలో అమలవుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకములు, కేంద్ర రాష్ట్రముల నుండి విడుదల అయిన నిధులూ, ఆ నిధులతో చేపట్టబోవు పనుల వివరములను ప్రస్తుత అంచనాతో 2023-24 సంవత్సరమునకు ప్రణాళికలను తయారు చేసుకొనవలెనని తెలియజేశారు. అందులో భాగంగా ఎస్సీ, ఎస్టీల సంక్షేమం, స్త్రీ-శిశు సంక్షేమం, పారిశుధ్య పరిస్థితి మెరుగుపరచుటకు, మంచినీటి వనరుల నిర్వహణ కొరకు,ఇతర అవస్థాపన సౌకర్యములు..ఇత్యాది విషయములకై అంచనాతో రాబోవు నిధులు-రాబోవు అవసరములను' గ్రామసభలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో చర్చించి జిపిడిపి 2023-24ని ఆమోదింపజేసుకొనవలె అప్పుడే కేంద్ర స్థాయిలో గ్రామాల ప్రణాళికలు నమోదు అవుతాయని తెలిపారు. ఇప్పుడు తయారు చేసిన ప్రణాళికా ప్రకారమే గ్రామ పంచాయతీ నిధులను ఖర్చు చేయవలసి ఉంటుంది కావున గ్రామస్థాయిలో అన్ని అవసరాలను గుర్తెరిగి జిపిడిపి ప్రణాళిక నందు నమోదు చేసుకొనవసి ఉంటుందని.. అందువలన శిక్షణా తరగతులు కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొనవలెనని డిపిఓ నారాయణరెడ్డి తెలిపారు కోరారు.

తుపాను హెచ్చరికలు - ముందస్తు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆదేశముల మేరకు ముంచుకొస్తున్న తుఫాను దానికి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి డివిజనల్ పంచాయతీ అధికారులకు, మండల అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. లోతట్టు, తుపాను ప్రభావిత ప్రాంతాలు గుర్తించుట, సురక్షిత ప్రాంతాలను సిద్ధం చేసుకోనుట మరీ ముఖ్యంగా గ్రామ పంచాయతీలలో పారిశుధ్య సామాగ్రి నిల్వలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలనాధికారి, విస్తరణాధికారి, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మస్తానమ్మకు నివాళులర్పించిన ముత్తుముల

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణంలోని పాములపల్లె రోడ్డు, రైల్వే గేట్ సమీపంలో దూదేకుల మస్తానమ్మ (87) అనారోగ్యంతో మరణించగా గిద్దలూరు టీడీపీ ఇంచార్జ్ వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారితో పాటు పలువురు టీడీపీ నాయకులు నివాళులు అర్పించారు.

అటవీశాఖ కార్యాలయం వద్ద దిగుమెట్ట గ్రామస్తులు నిరసన

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు అటవీశాఖ కార్యాలయం వద్ద దిగుమెట్ట గ్రామస్తులు బుధవారం నిరసనకు దిగారు. తమ వారిని అనవసరంగా అరెస్టు చేసి దొంగ కేసుల్లో ఇరికించాలని అటవీశాఖ అధికారులు చూస్తున్నారని దిగువమెట్ట గ్రామస్తులు అటవీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రోజుల క్రితం దిగువ మెట్ట నల్లమల అటవీ ప్రాంతంలో కడితిని చంపారని అనుమానంతో అటవీశాఖ అధికారులు 8 మంది అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. మూడు రోజులుగా తమ వారిని చూపించకుండా వేధింపులకు గురిచేస్తున్నారని తక్షణమే తమ వారిని చూపించాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేశారు. గిద్దలూరు అటవీశాఖ కార్యాలయం వద్ద నిరసనకు దిగారు. తమవారిని చూపించే కదిలేది లేదంటూ బైఠాయించారు.

కణితిని వేటాడి చంపిన సంఘటనలో ఆరుగురి అరెస్టు

విశాలాంధ్ర-గిద్దలూరు : గిద్దలూరు మండలం దిగువమెట్ట నల్లమల అటవి ప్రాంతంలో కణితిని వేటాడి చంపిన సంఘటనలో గిద్దలూరు అటవీ శాఖ అధికారులు ఆరు మందిని అదుపులోకి తీసుకొన్నారు. అయితే ఇందులో ఇద్దరు పరారీలో ఉన్నట్లు డీఎఫ్ఓ నరసింహరావు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సంఘటనకు సంబందించి దిగువమెట్ట గ్రామానికి చెందిన తప్పేట దానియేలు, సుశీల దంపతులు గిద్దలూరు ఫారెస్ట్ ఆఫీస్ ఎదుట తమ కుమారుణ్ణి అన్యాయంగా ఈ కేసులో ఇరికించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు తెలియాల్సి ఉంది. డీవైఆర్ఓ జీవన్ కుమార్, డీఆర్ఓ వంశీకృష్ణ, ఎఫ్‌బిఓ ఎస్ఎ కయ్యుమ్, దిగువమెట్ట రేంజ్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు.

పెన్సిల్‌పై అంబేద్కర్ చరిత్ర



విశాలాంధ్ర-చీరాల : సూక్ష్మ కళలతో ప్రతిభ కనపరుస్తూ గతంలో పెన్సిళ్ళై, బియ్యప్పు గింజలపై భగవద్గీత, రామాయణం,మహాత్మగాంధీ చరిత్రలను ఆవిష్కరించిన అన్నం మహిత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్‌అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవిత చరిత్రను పెన్సిల్‌పై చెక్కి అందరిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకెంతో ఇష్టమైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన జీవితాన్ని పెన్సిల్‌పైచెక్కానని తద్వారా సూక్ష్మ కళలకు గుర్తింపు వస్తుందని ఆశిస్తున్నట్లు సూక్ష్మ కళాకారిణి మహిత అన్నారు. మహనీయుల జీవితాలు పెన్సిల్‌పై చెక్కడం తనకెంతో ఇష్టమని, మహిళల హక్కుల కోసం పోరాడి తన న్యాయశాఖ మంత్రి పదవికి రాజీనామా చేసిన రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ చరిత్రను పెన్సిల్‌పై చెక్కడం తనకెంతో సంతృప్తినిచ్చిందని భవిష్యత్తులో మరిన్ని దేశభక్తుల కళారూపాలు రూపొందిస్తామన్నారు. అద్భుత ప్రతిభతో కళారూపాన్ని ఆవిష్కరించిన ఆమెను పలువురు అభినందించారు.

పీఆర్సీ బకాయిలు చెల్లించండి

కలెక్టరేట్ వద్ద ఎస్టీయూ నేతల ధర్నా

విశాలాంధ్ర - బాపట్ల : ఈ ఏడాది మార్చిలో చెల్లిస్తామని చెప్పిన నేటికి పీఆర్సీ బకాయిలు చెల్లించలేదని వెంటనే చెల్లించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద ఎస్టీయూ నాయకులు బుధవారం ధర్నా నిర్వహించారు. ఎస్టీయూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో డిమాండ్‌లు నెరవేర్చాలని దీక్షలో నినదించారు. జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు మాట్లాడుతూ పీఆర్సీ అమలు అనంతరం ప్రకటించాల్సిన రెండు డిఏలు ఇంతవరకు ప్రకటించలేదని తక్షణమే ప్రకటించి బదిలీలు, పదోన్నతులు షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాన కార్యదర్శి అమర్నాథ్ మాట్లాడుతూ , 2019 నుంచి ఇప్పటివరకు ఎటువంటి డి.ఏ ఎరియర్స్ సిపిఎస్ ఉద్యోగులకు జమ చేయలేదని, వెంటనే అవి జమ చేయాలన్నారు. మెడికల్ బిల్ మంజూరులో జాప్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయవాణి జిల్లా కన్వీనర్ పీవీ నాగరాజు మాట్లాడుతూ జీతాలు చెల్లింపులో జాప్యం సరికాదని అన్నారు. జిల్లా మైనారిటీ కన్వీనర్ నూరుబాష సుభాని మాట్లాడుతూ బోధనకు ఆటకం కలిగిస్తున్న యాప్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ విజయ కృష్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఆర్థిక కార్యదర్శి వి.ప్రభాకర్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ బొంత వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి జి. ఉదయ్ శంకర్,షేక్ ఆదాంబి, రత్నజ్యోతి,పరిశుద్ధరవు,గుడారంకయ్య, ఏవీ నారాయణ, పీఎస్‌వీ ప్రసాద్, టి.శివయ్య, ఏసురత్నం, ఈమని సాంబశివరావు పాల్గొన్నారు.

బీసీలపై చిత్తశుద్ధిని నిరూపించుకోండి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బీసీ లకు చట్టసభల్లో అత్యధిక సీట్లు కేటాయించి బీసీల పట్ల అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ముస్లిం యునైటెట్ ఫ్రంట్, ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఎండీ కలీం సూచించారు. గత 40 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన బీసీ వర్గాలకు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటన చేసి బీసీల పట్ల తనకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ ముస్లిం జేఏసీ అధ్యక్షులు ఎండి కలీం తెలిపారు.

జీవనోపాధికి పూచికత్తు లేని రుణాలు

విశాలాంధ్ర - బాపట్ల : జీవనోపాధుల అభివృద్ధి కోసం స్టాండప్ ఇండియా పథకం కింద పూచికత్తు లేని రుణాలు విరివిగా అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. బాపట్లలో అధికంగా రుణాలివ్వాలని ఎల్.డి.ఎమ్. కృష్ణానాయక్‌ను ఆదేశిస్తూ కలెక్టర్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో 240 వివిధ బ్యాంక్ బ్రాంచ్లు ఉన్నాయని 177 దరఖాస్తులు బ్యాంకులకు వచ్చాయన్నారు. లబ్ధిదారులు ఏర్పాటు చేసుకునే యూనిట్లకు రూ.29.15 కోట్లు మంజూరు చేశామన్నారు. ప్రతి బ్యాంకు బ్రాంచి పరిధిలో ఇద్దరికి రుణాలిస్తామన్నారు. రూ. 10 లక్షల నుంచి గరిష్టంగా రూ. ఒక కోటి వరకు ఎలాంటి హామిలేని రుణాలు ఈ పథకం ద్వారా లబ్దిదారులు పొందవచ్చన్నారు. వ్యవసాయ అనుబంధ రుణాలు, ఉత్పత్తి రంగాలు, సేవా రంగాలకు సంబంధించిన యూనిట్లకు అధిక ప్రాధాన్యత ఉంటుందన్నారు. యూనిట్ ఏర్పాటులో 85 శాతం బ్యాంకులు రుణంగా ఇస్తాయని, మిగిలిన 15 శాతం లబ్దిదారుడి వాటా ఉంటుందన్నారు. స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలనే ఆసక్తిగలవారంతా బ్యాంకులను సంప్రదించాలన్నారు. ప్రభుత్వం కల్పించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపాధ్యాయులను నియమించండి

రోడ్డెక్కిన మాడుగుల విద్యార్థులు

విశాలాంధ్ర-గురజాల: స్కూల్లో దాదాపు 160 మంది విద్యార్థులు ఉన్నాం కానీ మాకు చదువు చెప్పేందుకు ఇద్దరే ఉపాధ్యాయులు ఉన్నారు అంటూ మాకు వెంటనే అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయులను నియమించాలని గత నెల 27వ తేదీన మండలంలోని మాడుగుల జడ్పీహెచ్ పాఠశాల విద్యార్థులు పట్టణంలోని బ్రహ్మానాయుడు విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టి సమస్యను అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లారు. అయితే ఉన్నతాధికారులు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుని సస్పెండ్ చేయడంతో విద్యార్థులు మరలా రోడ్డు ఎక్కారు. మండలంలోని మాడుగుల గ్రామం నుండి గురజాల పట్టణం వరకు సుమారు ఎనిమిది కిలోమీటర్ల మేర తమ తల్లిదండ్రులతో కలిసి పాదయాత్ర చేసుకుంటూ వచ్చి స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా చేపట్టారు. విద్యార్థులకు టీడీపీ నేతలు సంఘీభావం తెలిపారు. మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, పలువురు నేతలు విద్యార్థులకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులు తమ సమస్యను తహసిల్దార్ దానియేలు దృష్టికి తీసుకొని వెళ్లే అర్జీ రూపంలో అందజేశారు. ఉన్న ఇద్దరిలో ఒకరిని సస్పెండ్ చేయడంతో తాము పరీక్షలు ఎలా ఎదుర్కోగలం అంటూ విద్యార్థులు తహసీల్దార్ వద్ద తమ గోడు వినిపించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ ప్రభాకర్ విద్యార్థులకు నచ్చజెప్పి ప్రైవేట్ వాహనం ద్వారా విద్యార్థులను తమ గ్రామానికి తీసుకొని వెళ్లారు.

బీసీలకు విద్య, ఉద్యోగ ఉపాధి రంగాల్లో అవకాశం కల్పించాలి

- ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలి.
- షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలి
- దారి మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని బీసీల పురోభివృద్ధి కోసం తిరిగి ఇవ్వాలి
- బీసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : వెనుకబడిన బలహీనవర్గాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రెస్ మీట్ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా జనాభాగా ఉన్న వెనుకబడిన తరగతుల(బీసీ)లకు గత మూడున్నర సంవత్సరాల నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది. చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి, పురోభివృద్ధి మృగ్యమైపోయింది. బీసీలు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుండి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు, దగాకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అనేకానేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 56 కార్పోరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. పైగా కార్పోరేషన్, సబ్ ప్లాన్ నిధుల్ని మళ్లించి బీసీలకు అన్యాయం చేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్రమైన అన్యాయానికి గురవుతున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రద్దు చేసిన 10శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు శాసనసభలో తీర్మానం చేయాలి. అందుకు ఎం.పీలు పార్లమెంటులో కేంద్రంపై ఒత్తిడి చేయాలి. దారి మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని బీసీల పురోభివృద్ధి కోసం తిరిగి ఇవ్వాలి. ఆదరణ పథకాన్ని పునరుద్ధరించాలి. జనాభా దామాషా ప్రకారం 56 బీసీ కార్పోరేషన్లకు నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలి. ప్రభుత్వ సలహాదారులు, వైస్ ఛాన్సలర్లలో 34శాతం బీసీలకు ఇవ్వాలి. చేనేతలకు సబ్సిడీ పథకాలు పునరుద్దరించాలి. కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులివ్వాలి. మత్స్యకారులకు సబ్సిడీపై వలలు, పడవల పంపిణీ పునరుద్దరించాలి. జీవో నెం.217ను రద్దు చేయాలి. బీసీలకు చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు అందించే రాయితీలను పునరుద్దరించాలి. బీసీ స్టడీ సర్కిళ్లకు పూర్వ వైభవం కల్పించాలి. బీసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు %ఉ% ఒంగోలు నియోజకవర్గ ఇంచార్జి దామచర్ల జనార్ధన్ రావు, కొండేపి శాసనసభ్యులు డోల బాల వీరంజనేయ స్వామి, సంతనూతలపాడు నియోజకవర్గ ఇంచార్జి బి.ఎన్. విజయ్ కుమార్, నగర అధ్యక్షులు కొఠారి నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ వై వి సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు కామేపల్లి శ్రీనివాసరావు, మారెళ్ళ వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మూరబోయిన గంగరాజు యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గెనం సుబ్బారావు, రాష్ట్ర బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లూరు చిన్న వెంకటేశ్వర్లు, రాష్ట్ర మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి టి.అనంతమ్మ, జిల్లా కార్యదర్శి కేసన శేషమ్మ, కొక్కిలగడ్డ లక్ష్మి, తదితర ముఖ్య నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి

మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తూర్పు కంభంపాడు. బట్లపల్లి. నూజిలపల్లి. సుంకర వారి పాలెం గ్రామాలలో బుధవారం దర్శి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు వెంకటరావు అధ్యక్షతన ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దర్శి నియోజకవర్గ టిడిపి పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి హాజరైనారు. ఈ సందర్భంగా నాదెల బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి అరాచక పాలన అంతం కావాలంటే ప్రజల్లో చైతన్యం. తిరుగుబాటు రావాలని ఆయన అన్నారు. తెలుగు రైతు అధ్యక్షులు మేదరమెట్ల వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన కర్మను వదిలించుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. వైసీపీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పెంచిన ధరలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ మహిళలకు రక్షణ కరువైందని వైసిపి మోసపూరిత విధానాలతో ప్రజలను మోసం చేశారన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపించాలని అన్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు ఏర్పాటు చేసి మద్యం ఏరులై పారు తోందని. ఏమైనా ప్రశ్నిస్తే వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు మాజీ ఎంపీపీ మండలపు వెంకటరావు మాట్లాడుతూ ఒక ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన ఈ ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తారని అనుకుంటే ఇందుకు భిన్నంగా మూడున్నర సంవత్సరాల కాలంలో లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారన్నారు. రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాతపూడి తెల్లయ్య మాట్లాడుతూ మంచి రోజులు రావాలన్నా ఉద్యోగాలు రావాలన్నా వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అయితేనే మనందరికీ మంచి రోజులు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో శంకరాపురం గ్రామ సర్పంచ్ కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి, మాజీ జెడ్పిటిసి కొక్కెర నాగరాజు, మాజీ ఎంపీటీసీ వీరపనేని రంగ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని కలెక్టర్ విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. జగనన్న గృహ నిర్మాణాల పనుల పురోగతిపై బుధవారం కలెక్టరేట్‌లో అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులకు మెప్మా నుండి బ్యాంక్ రుణాలను ఇప్పించాలని తెలిపారు. జగనన్న లే ఔట్స్‌లో విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో మంజూరు చేసిన 25 జగనన్న లే ఔట్ కాలనీల ఆర్చీల పనులు వెంటనే మొదలు పెట్టాలని అధికా రులను ఆదేశించారు. గ్రామీణ గృహ నిర్మాణ పథకం క్రింద 16 వేల గృహాల నిర్మాణాలు లక్ష్యంగా ఇచ్చామని ఇప్పటికే 7764 గృహాలు గ్రౌండింగ్ చేయడం జరిగిందని అన్నారు.